ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కటౌట్లు తొలగింపు

విశాలాంధ్ర-గొలుగొండ: ఫిబ్రవరి 27న నిర్వహించే ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కటౌట్లను పంచాయతీ సిబ్బంది తొలగించే చర్యలు ముమ్మరంగా చేపడుతున్నారు. గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం గ్రామంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల భారీ కటౌట్లు గ్రామాల్లో దర్శనంతో పంచాయతీ సిబ్బంది గురువారం వాటిని తొలగించారు. అదేవిధంగా రాజకీయ నాయకులు విగ్రహాలకు కూడా ముసుగులు వేశారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు కటౌట్లను తొలగించడం విగ్రహాలకు ముసుగులు వేయడం వంటివి చేపట్టడం జరుగుతుందని పంచాయతీ అధికారులు తెలియజేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో కూడా ఇదేవిధంగా కటౌట్లను సంబంధిత పంచాయతీ అధికారులు తొలగింపు చర్యలు చేపడుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసేంతవరకు ఇలాంటి కటౌట్లను ఎవరు ఏర్పాటు చేయరాదని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.

వివాహిత ఆత్మహత్య కేసులో నలుగురు నిందితులు అరెస్టు, రిమాండ్ కి తరలింపు

డీఎస్పీ శ్రావణి

విశాలాంధ్ర-కశింకోట: మండలం లోని వెదురుపర్తి లో సంచలనం కలిగించిన వివాహిత సుమ ఆత్మహత్య కేసులో ఆమె తల్లి మిరియాల వెంకయ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని అనకాపల్లి డిఎస్పి శ్రావణి తెలిపారు. కశింకోట పోలీస్ స్టేషన్లో వివాహిత ఆత్మహత్యపై డీఎస్పీ శ్రావణి గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన మిరియాల సుమకు అనకాపల్లి జిల్లా అనకాపల్లి కశింకోట మండలం వెదురుపర్తి గ్రామానికి చెందిన పలివేల కృప సాగర్ కు 2019వ సంవత్సరంలో వివాహం జరిగిందన్నారు. వివాహ సమయంలో లక్ష రూపాయల కట్నం మరొక లక్ష రూపాయలు ఇతర లాంచనాలకు , ఆడపడుచు కట్నంగా 30,000 ఇచ్చారని ఫిర్యాదులో సుమ తల్లి తెలిపిందన్నారు. ఈ దంపతులకు నాలుగేళ్లు, రెండేళ్లు గల ఇద్దరు కుమార్తెలు ఉన్నారు అని అన్నారు. కొంతకాలం సజావుగా సాగిన ఈ సంసారంలో అదనపు కట్నం కోసం అత్త, మామ, భర్త, ఆడపడుచుల వేధింపులు ఎక్కువ అవ్వటంతో దపదపాలుగా డబ్బులు ఇచ్చామన్నారు. ఈ మధ్యకాలంలో కూడా పదివేల రూపాయలు వారికి ఇచ్చామని సుమ తల్లి ఫిర్యాదులో తెలిపారు అని అన్నారు. భర్త, అత్త మామ ఆడపడుచులు వ్యక్తిగత వేధింపులు ఎక్కువ అవ్వటం తో మనస్థాపానికి గురై రెండు రోజుల క్రితం డాబా మీద ఉన్న ఇంట్లో కిచెన్ లో గల ఐరన్ పైపు కు చీర కట్టి ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకుందనీ అది గమనించి కుటుంబ సభ్యులు బయటికి తీసేసరికి శ్వాస విడిచింది. ఈ ఆత్మహత్య పై మృతురాలు తల్లి మిరియాల వెంకయమ్మ ఇచ్చిన పిర్యాదు తో పోలీసులు కేసు నమోదు చేసి భర్త పలివేల కృప సాగర్,మామ అప్పారావు, అత్త పార్వతి,ఆడపడుచు అద్దాల వసంత అలియాస్ మేరిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సై లు ,లక్ష్మణరావు, మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాయపూర్ -విశాఖ ఎక్స్‌ప్రెస్ జాతీయ రహదారి పనులు అడ్డుకున్న రైతులు

విశాలాంధ్ర-సబ్బవరం: రాయపూర్-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ హైవే జాతీయ రహదారి-130 రోడ్డు నిర్మాణ పనులను గురువారం సబ్బవరం పంచాయతీకి చెందిన రైతులు అడ్డుకున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ హైవే సబ్బవరం మేజర్ పంచాయతీకి చెందిన పెదనాయుడు చెరువు మీదుగా రోడ్డు నిర్మాణ పనులు చేస్తుండడం తో సబ్బవరానికి చెందిన పెదనాయుడు చెరువు ఆయుకట్టు రైతులు పనులను అడ్డుకున్నారు. పెదనాయుడు చెరువు సబ్బవరం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 109 లో 15 ఎకరాల 30 సెంట్లు ఉంది. ఈ రోడ్డు చెరువు మీదగా నిర్మాణం చేస్తుండడంతో సుమారు రెండు ఎకరాల 60 సెంట్లు చెరువు గర్భం భూమి రోడ్డు పనులలో పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు కింద 96 ఎకరాల ఆయుకట్టు పొలం ఉన్నది.సబ్బవరం మేజర్ పంచాయతీకి చెందిన సబ్బవరం, పెదనాయుడుపాలెం, చిన్నయ్యపాలెం, ఆదిరెడ్డిపాలెం తోపాటు తవ్వవానిపాలెం గ్రామాలకు చెందిన రైతులకు చెరువు ఆయుకట్టు కింద పొలాలు ఉన్నాయి చెరువు గర్భంలో సుమారు రెండు ఎకరాల 60 సెంట్లు రోడ్డులో కలుస్తుండడం తో చెరువు ఆయకట్టు పొలాలకు సాగునీరు తగ్గుతుందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో స్థానిక ఇరిగేషన్ ఏ.ఈ రామలక్ష్మణ కు రైతులు ఫిర్యాదు చేయగా, ఏఈ ఉన్నత అధికారులకు ఈ విషయాన్ని చేరదీశారు అయితే ఇరిగేషన్ ఈఈ సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఇరిగేషన్ సంబంధించిన చెరువు భూమిని ఎట్టి పరిస్థితుల్లోనూ హైవేకి ఇవ్వకూడదని నిర్ణయించారని అన్నారు. అయితే నేడు హైవే పనులు శరవేగంజరుగుతున్నాయని సంబంధిత అధికారులు పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రాయపూర్ ఎక్స్ప్రెస్ హైవే లో పోయిన పెదనాయుడు చెరువు భూమిని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోటాన అప్పారావు,గొర్లి అచ్చంనాయుడు, సబ్బవరపు సత్యనారాయణ(బుజ్జి),గొర్లి శ్రీనివాసరావు, సబ్బవరపు నాగభూషణం,సబ్బవరపు శివ, కొండబాబు, గోపాలకృష్ణ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో ఉండగా మద్యం తాగిన ఎంపీడీవో!

విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

రక్త నమూనా సేకరించి విచారణ చేపట్టిన అధికారులు

ఎంపీడీవో హేమసుందర్(ఫైల్ ఫొటో)

విశాలాంధ్ర-పరవాడ; మద్యం తాగి విధులకు హాజరయ్యేరనే అనుమానంలో పరవాడ ఎంపీడీవోపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లాలోని ఎంపీడీవోల తో బుధవారం మధ్యాహ్నం మూడున్నర గంటల నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి పరవాడ ఎంపీడీవో ఎస్.డి.శ్యామసుందర్ అరగంట ఆలస్యమయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, పింఛన్ల పంపిణీ ఇతర అంశాలపై కలెక్టర్ ఆయనను ప్రశ్నించగా సరిగా సమాధానం చెప్పలేక తడబడ్డారు. ఆయన పరిస్థితి గమనించిన జిల్లా కలెక్టర్ మద్యం మత్తులో ఉన్నారన్న అనుమానంతో కాన్ఫరెన్స్ జరుగుతుండగానే డీఎంహెచ్‌వో రవికుమార్‌ను పరిశీలిం చమని ఆదేశించారు. దీంతో డీఎంహెచ్‌వో స్థానిక పోలీస్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు, పలువురు వైద్య సిబ్బందితో అక్కడికి చేరుకుని ఎంపీడీవో నుంచి రక్త నమూనాలు సేకరించారు. అలాగే సాయంత్రం జిల్లా పరిషత్తు డిప్యూటీ సీఈవో రాజకుమార్, ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పరవాడ మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో వ్యవహారశైలిపై విచారణ జరిపారు. కార్యాలయ సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ సేకరించిన వివరాలను కలెక్టర్‌కు నివేదిక రూపంలో అందజేస్తామన్నారు. మరో పక్క ఎంపీడీవో శ్యాం సుందర్ రోజూ మద్యం సేవించి విధులకు హాజరవడమే కాకుండా మద్యం మత్తులో సిబ్బంది పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని స్వయానా కొందరు సిబ్బందే చెబుతుండటం విశేషం.

జిల్లాలో పలుచోట్ల జాతిపిత కు ఘన నివాళులు

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం ఇస్కఫ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని మత సామరస్య దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఎ మాధవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటానికి నాయకత్వం వహించిన వారిలో అగ్రగణ్యుడు మహాత్మాగాంధీ అని పేర్కొన్నారు. సత్యం, అహింస గాంధీ నమ్మిన సిద్ధాంతమని అన్నారు. సత్యాగ్రహం అనే నూతన పోరాట పంథాను పరిచయం చేసి స్వాతంత్రం సాధించిన దీశాలి గాంధీ అని కొనియాడారు. ప్రభుత్వాలు మత రాజకీయాలు చేయకుండా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విల్లూరి పైడారావు, దాడి శివరామ్, ఎంఆర్‌ఎస్ ప్రకాశరావు, పి.జగన్నాథ నాయుడు, దొరబాబు పాల్గొన్నారు.

శాఖా గ్రంధాలయంలో ...

విశాలాంధ్ర-సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం శాఖా గ్రంధాలయంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయం అధికారి వి.శిరీష ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనకి స్వతంత్రం ఏర్పడడానికి కృషి చేసిన యోధులు మహాత్మ గాంధీ అని అన్నారు. మహాత్ముడి ఆశయ సాధనకు ఆయన నిర్దేశించిన మార్గంలో పయనించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ లలిని, అంగన్వాడి టీచర్ చినతల్లి, భవిత కేంద్రం ఉపాధ్యాయులు సింహాద్రి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

రాజుపేట ఎంపీయుపీ స్కూల్లో గాంధీజీ వర్ధంతి

విశాలాంధ్ర-కోటవురట్ల: రాజుపేట ఎంపీయుపీ స్కూల్లో గురువారం గాంధీజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. పాఠశాల హెచ్ఎం నాని మణిమోహన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బొద్దేటి వెంకటరమణ గాంధీజీ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొని ఆడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంగీత్‌రాజ్, స్కూల్ కమిటీసభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ మరణం దేశానికీ తీరని లోటు

విశాలాంధ్ర-సబ్బవరం: మహాత్మా గాంధీ మరణం దేశానికీ తీరని లోటని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. సీతాలక్ష్మి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాపూజీ మహాత్మాగాంధీ వర్ధంతిని చరిత్ర శాఖా వారి ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బిసీతాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులంతా మహాత్మా గాంధీ వారిచ్చిన మార్గాన్ని, వారు భారతదేశానికి చేసినటువంటి సేవలను, స్వతంత్రంలో పోరాడినటు వంటి సంఘటనలు, ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరించాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి శంకర్, మరియు కళాశాల చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ గణేష్ లెక్కల తదితరులు పాల్గొన్నారు.

చోడవరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర-చోడవరం : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురు వారం చోడవరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మునికి నివాళులు అర్పించారు. ప్రేమ సమాజం లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజినల్ చైర్మన్ పసుమర్తి అశోక్, అధ్యక్షుడు రాజు, కార్యదర్శి విన్నకోట రాజేష్, ట్రెజరర్ అగ్రేపు శ్రీనివాస్, ప్రేమ సమాజం ఇంచార్జ్ ప్రసాద్ రాజు, ఆర్కే ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ కేతవరపు రామకృష్ణ, వి కె ఎస్ పి ఇన్చార్జ్ బత్తుల శ్రీనివాస్ మరియు క్లబ్ డైరెక్టర్స్ పాల్గొన్నారు.

మాడుగుల పంచాయతీ కార్యాలయంలో...

విశాలాంధ్ర-వి.మాడుగుల: మాడుగుల పంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం గాంధీ చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడ్ల కళావతి, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.మూర్తిబాబు, ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బొడ్డేడ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవికుమార్

విశాలాంధ్ర-సబ్బవరం: రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు బూడి ముత్యాలనాయుడు, విశాఖపట్నం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ తో కలిసి పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు గండి రవికుమార్ వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు పుష్ప గుచ్చం ఇచ్చి దుశ్శాలవతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గండి రవికుమార్ ఆయనతో పాటు వైస్సార్సీపీ మండల యువజన విభాగం అధ్యక్షులు యడ్ల నాయుడు , ఐ డి బాబు , కరక రాము , గురి శ్రీనివాస్ , పైల రామునాయుడు ,బత్తిన వెంకట్ , గండి రవికుమార్ యువ సైన్యం పాల్గొన్నారు .

ఉద్యాన పంటలతో అధిక ఆదాయం

జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు

విశాలాంధ్ర-కే కోటపాడు : రైతులు ఉద్యాన పంటలపై ఆసక్తి చూపించి అధిక ఆదాయాన్ని పొందాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు అన్నారు. గురువారం ఈ మండలం కే సంత పాలెం లో రైతులు పండిస్తున్న వివిధ రకాల కూరగాయల పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూరగాయలు పండించిన రైతులకు ప్రభుత్వం అనేక రాయితీలు అందిస్తుందన్నారు. కే కోటపాడు మండలంలోని కె సంతపాలెం , ఆర్లే , సూదివలస , కింతాడ చోడవరం మండలంలో అడ్డూరు , సబ్బవరం మండలంలోని వంగలి , అమృతపురం గ్రామాలను వెజిటబుల్ క్లస్టర్ గా గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల నుండి విశాఖ నగరానికి అత్యధికంగా కూరగాయలు రవాణా జరుగుతున్నాయని అన్నారు. తెగుళ్లు సోకని మేలైన కూరగాయ విత్తనాలను రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని , మల్చింగ్ , డ్రిప్పు పద్ధతిలో సాగు చేసి రైతులు ఖర్చు తగ్గించుకోవాలని అన్నారు. పందిరి జాతి కూరగాయల పెంపకానికి ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందని అన్నారు. ఒక్కో సమయంలో కూరగాయలకు సరైన మద్దతు ధర లేనప్పుడు వాటి ద్వారా పచ్చళ్ళు , పొడులు తయారీకి మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్కెటింగ్ శాఖ ద్వారా వాటికి మార్కెట్ సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన కూరగాయలకు మంచి ధర ఉంటుందని ఆ దిశగా రైతులు దృష్టి సారించాలన్నారు. అంతకుముందు ఉద్యాన సహాయకుల సమావేశంలో మాట్లాడుతూ కూరగాయల రైతులకు ఆన్ లైన్ గుర్తింపు నెంబర్ పై అవగాహన కల్పించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం ఆధార్ తరహాలో 14 అంకెలతో కూడిన ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తుందని , ఇది రైతు గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రైతు సేవా కేంద్రం ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక

వేముల కన్నబాబు

వియ్యపు రాజు

విశాలాంధ్ర -అనకావల్లి: జిల్లా కేంద్రంలో గల కోడిగంటి గోవిందరావు భవనంలో ఏఐవైఎఫ్ రెండవ మహాసభలు గురువారం జరిగాయి. సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శులు మాకిరెడ్డి రామునాయుడు, దొరబాబులు హాజరయ్యారు. ఈ సమావేశాల్లో జిల్లాలను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా వేముల కన్నబాబు, జిల్లా కార్యదర్శిగా వియ్యపు రాజు, ఉపాధ్యక్షులుగా కరక సురేష్ ,సహాయ కార్యదర్శులుగా జీ. ఫణీంద్ర కుమార్, డొక్కరి హరీష్, కోశాధికారిగా జి. రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా ఎం. సత్తిబాబు, బి. బాబ్జి,ఎం శివ,సంతోష్,జి. చైతన్య లను ఎన్నుకున్నారు.

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కాటపల్లి అప్పారావు

రైవాడలో పౌరహక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-దేవరాపల్లి: భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి రక్షణ కవచంలా పనిచేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు కాటపల్లి అప్పారావు అన్నారు. మండలంలోని రైవాడ గ్రామం ఎస్సీ కాలనీలో గురువారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది.ఈ సందర్భంగా కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రతిపాదికపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారన్నారు. అనంతరం స్థానిక ప్రజలకు పౌర హక్కుల పై అవగాహన కల్పించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ) నాగిరెడ్డి సతీష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఐక్యమత్యంతో మెలగాలన్నారు. ప్రతి ఒక్కరికి పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారులు దాసరి రమేష్,జి.గంగు నాయుడు, స్థానిక నాయకులు చల్లా లక్ష్మి నాయుడు,కె.ఎస్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

జిల్లా బాలల పరిరక్షణ సమితి ప్రతినిధి లోవరాజు

విశాలాంధ్ర- బుచ్చయ్యపేట: బాల్య వివాహాలపై. ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా బాలల పరిరక్షణ సమితి ప్రతినిధి డి లోవరాజు తెలిపారు బుచ్చయ్య పేట మండలం వడ్డాద లో అంగన్వాడి సెక్టర్ సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు కనీసం 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయరాదని అలాగే అబ్బాయిలకు 21 సంవత్సరం పూర్తి అయిన తర్వాత వివాహాలు చేయాలని ఆయన తెలిపారు అలా చేయని యెడల చట్టరీత్యా నేరమని తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ దత్తత మార్పిడి చట్టరీత్యా నేరమని ఎవరైనా పిల్లల్ని దత్తత తీసుకుంటే అధికారికంగా తీసుకున్నట్లయితే ఆ దత్తత చెందుతుందని సూచించారు అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు పాల్పడిన అలాగే అమ్మాయిలను ఇతర దేశాలకు ఎగుమతులు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు అలాగే ప్రతి ఒక్కరు చైల్డ్ లేబర్ 100. 1098 112 నెంబర్ల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు బాలికలు హక్కులు మరియు చట్టాల గురించి అందరూ తెలుసుకోవాలని తెలిపారు ప్రభుత్వం బాలికలకు ప్రత్యేక వసతులు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్పిఓ పుష్పవతి సూపర్వైజర్ రాజరాజేశ్వరి అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు నమూనా పరీక్ష

విశాలాంధ్ర-పాయకరావుపేట: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నమూనా పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న భయాందోళన పోగొట్టేందుకు వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి అనేక రంగాల్లో దేశానికి సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-కశింకోట: మండలం లోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11కెవి నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మెయింటెనెన్స్ కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి 2 గంటలవరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె తుని, చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమాదు లపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యెనుగుతుని, గొల్లగుంట, జి భీమవరం, సింగవరం, అచ్చెర్ల, కొత్త అచ్చెర్ల, మొనయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందిఅని ఆయా గ్రామాలవిద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని ఏపీఈపీడీసీఎల్,ఈ ఈ ఎస్ .రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

వాసవీ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-చీడికాడ : మండల వాసవీ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం మండలంలో జి కొత్తపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర ఆలయం వద్ద గురువారం జరిగింది మండల వాసవీ అధ్యక్షుడిగా బత్తుల వెంకట నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా కొట్యాడ ప్రసాదు ట్రెజరర్ గా పుట్టా ఈశ్వరరావు లును క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ ముగ్గురు గురువారం ప్రమాణస్వీకారం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవీ క్లబ్ బలోపేతానికి మరింత కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ శ్రీనాదు అప్పారావు రీజినల్ చైర్మన్ శ్రీనాదు నానాజీ జిల్లా ఇన్చార్జ్ పుట్టా మల్లికార్జున రావు జిల్లా గవర్నర్ కొల్లురి పూర్ణిమ అంతర్జాతీయ వైస్ ప్రెసిడెంట్ శ్రీనాథ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-అచ్యుతాపురం: నేడు మండలంలో పలు గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ కే రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . విద్యుత్ తీగల కింద చెట్టు కొమ్మలు తొలగింపు ప్రక్రియలో భాగంగా అచ్యుతాపురం రోడ్డు , కొనెంపాలెం కుమారపురం , దుప్పితూరు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి చేస్తున్నట్లు తెలిపారు . వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైసీపీ నుంచి జనసేనలో వలసలు



విశాలాంధ్ర-అచ్యుతాపురం: ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో వైసీపీ నుంచి జనసేనలోకి చేరారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో కొత్త మోనయ్యపేట వైసీపీకి చెందిన 15 మంది జనసేన పార్టీలోకి చేరారు . వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు బైలపూడి శ్రీరామదాసు , జనసేన నాయకులు ద్వారపురెడ్డి బాబ్జి , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీనివాసరావు



విశాలాంధ్ర-మునగపాక: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు సచివాలయంలో మర్యాదపూర్వక కలిశారు.

నేడు ఎర్రవరం అడవి రాజుల బాబు పండగ

ఏర్పాట్లు పూర్తిచేసిన ఉత్సవ కమిటీ

విశాలాంధ్ర-గొలుగొండ: గొలుగొండ మండలం ఎర్రవరం గ్రామంలో ప్రతిష్టించిన అడవి రాజబాబు పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అడవిరాజుబాబులును దర్శించుకుంటారు. అనంతరం మెక్కులు సమర్పించుకుంటారు.. ఇక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గొలుగొండ ఎస్సై రామారావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు కూడా చేస్తారు. అదేవిధంగా చీడిగుమ్మల గ్రామంలో రాత్రి కి వివిధ సాంస్కృతిగా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ ప్రాంతంలో మొదటి శుక్రవారం జరిగిన అనంతరం నెలరోజుల పాటు వివిధ ప్రాంతాల్లో ఈ అడవు రాజుల బాబు పండగ చేయడం ఆనవాయితీగా వస్తుంది.

ఎం.కోడూరు మోదమ్మకు అరకేజీ వెండి విరాళం



విశాలాంధ్ర-వి.మాడుగుల: మాడుగుల మండలం ఎం.కోడూరు శ్రీమోదకొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన లంక వరాహమూర్తి, అంజలి దంపతులు అమ్మవారికి అరకేజీ వెండిని విరాళంగా ఆలయ చైర్మన్ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకు అందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఎంపిటిసి ముమ్మిన రమణబాబు, కోపరేటివ్ మాజీ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు పాల్గొన్నారు.

గౌరీ పరమేశ్వరుల సారే

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండల కేంద్రం ఎస్ రాయవరం గ్రామంలో గౌరీ పరమేశ్వరుల సారే కార్యక్రమం నిర్వహించారు గురజాడ ఆడిటోరియం వద్ద ఉన్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహానికి గ్రామంలోని పలువురు వివిధ రకాల సారే పట్టుకొని ఊరేగించి సమర్పించారు. ఈ కార్యక్రమంలో భీమరశెట్టి అప్పారావు, కొణతాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గణపర్తి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



విశాలాంధ్ర-మునగపాక: ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అతి గొప్ప వరం పౌరహక్కులని,వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మండల తహసిల్దార్ ఎస్.ఆది మహేశ్వరరావు అన్నారు.మండలంలో గణపర్తి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునగపాక తహసిల్దార్ ఎస్.ఆది మహేశ్వరరావు,ఎస్సై పి.ప్రసాదరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయం, ధర్మం, స్వేచ్ఛ, అవకాశాలు, అభ్యున్నతి అనేది కేవలం కొంతమందికి,కొన్ని వర్గాల వారికే వర్తించకుండా సమాజంలో ఉండే ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించేలా పౌర హక్కులు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం,మండల ప్రధాన కార్యదర్శి కాళ్ల చంద్రమోహన్,మారిసెట్టి వెంకటరమణ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భీశెట్టి జగన్

విశాలాంధ్ర-మునగపాక: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా సందర్భంగా మునగపాక ఆయన స్వగృహంలో అనకాపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బీసెట్టి జగన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. జగన్ వెంట ఆయన మిత్రమండలి సభ్యులు ఉన్నారు.

విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి : 2
శుక్రవారం 31, జనవరి 2025

వియాష్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి : సిటూ

విశాలాంధ్ర-పరవాడ; ప్రమాదకర రసాయన వ్యర్థాలను బయటకు వదిలేస్తున్న వియాష్ లైఫ్ సైన్సెస్ ఫార్మా పరిశ్రమపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పైప్‌లైన్ పగిలి గురువారం పరిశ్రమ నుండి భారీ ఎత్తున వ్యర్థ జలాలు బయటకు లీకయ్యాయి. దీంతో తీవ్ర దుర్వాసన వెదజల్లి స్థానికులు ఇబ్బందులు పడ్డారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి కాలుష్యంకు కారణమైన యాజమాన్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు చర్యలు తీసుకోవాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్దంగా వ్యర్థ జలాలను సమీపంలోని కాలువలు, చెరువుల్లోకి వదిలేయడం వలన భూగర్భ జలాలు నాశనం అవుతున్నాయన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు తీవ్ర కాలుష్యంతో అల్లాడుతున్నారని వెంటనే యాజమాన్యం ప్రాసిక్యూట్ చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు.

శ్రీకన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో ప్రతిష్ఠా శతజయంతి మహాకుంభాభిషేక మహోత్సవం

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా ప్రధాన కేంద్రంలో 1925లో ప్రతిష్ఠించబడి వందసంవత్సరాలు పూర్తిచేసుకున్న శ్రీ కన్యాకాపరమేశ్వరీ దేవాలయ శతజయంతి ఉత్సవాల ముగింపు ఫిబ్రవరి 4 నుంచి 8వరకు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు దేవస్థాన సంఘం అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణకుమార్, ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు,కో-చైర్మన్ డా॥ గ్రంధి శేషకుమార్ తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఫిబ్రవరి 4న ఉదయం 10 గంటలకు శ్రీ విఘ్నేశ్వర పూజ,భగవత్ పుణ్యాహవాచనము, రక్షాసూత్ర బంధనం,పరిషత్, సూర్య నమస్కారములు,ఉత్సవ ప్రారంభం,నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. అలాగే సాయంత్రం 4 గంటలకు వెండి రథంపై నగర తిరువీధుల లో మేళాతాళలతో ,కోలాటలతో అమ్మవారి ఊరేగింపు శోభయాత్ర అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే 5న ఉదయం 7 గంటల నుంచి శ్రీ విఘ్నేశ్వర పూజ, దంపతులచే సంకల్పం,పంచగవ్యప్రాసన 9గంట లకు శ్రీ జనార్ధన స్వామి వారికి నవకలశ స్నపనము, ద్వాదశకాలార్చనలు, అష్టోత్తర శత సహస్ర నామార్చన, సూర్యనమస్కారములు,తీర్థ ప్రసాదర వితరణ ఉంటుందని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ జనార్ధన స్వామివారి ప్రీత్యర్థం సామూహిక లక్ష తులసి నామార్చనలు, నిత్యహెూమాలు,నీరాజనమంత్ర పుష్పములు, తీర్థ ప్రసాదర వితరణ ఉంటుందని తెలిపారు.6న ఉదయం 7 గంటలకు శ్రీ విఘ్నేశ్వరపూజ, దంతపతుచే సంకల్పం, పంచగవ్యప్రాసన అనంతరం శ్రీ నగరేశ్వరస్వామి వారికి మహన్యాసపూర్వక ఏకదశ రుద్రాభిషేకము,లక్ష బిళ్వనామార్చనలు, నీరాజన మంత్ర పుష్పం,తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం 4 గంటలకు 108మంది సుహాసినీల పూజ, 7గంటలకు శ్రీమాన్ రేజేటి శ్రీరామాచార్యుల వారి అనుగ్రహ భాషణం ఉంటుందని తెలిపారు. 7న ఉదయం 7గంటలకు శ్రీ విఘ్నేర్వపూజ, దంపతుల చే సంకల్పం అనంతరం అమ్మవారి సన్నిధిలో ఉన్న మహామేరువుకు నవార్చన, నిత్యహెూమం, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ 4 గంటలకు అమ్మవారి సన్నిధిలో లక్ష కుంకుమ నామార్చనలు,6 గంటలకు చండీహెూమం,నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ, 8గంటలకు ఏకోత్తర సహస్ర(1001) కలశ మండపారాధన ఉంటుందని తెలిపారు.8న ఉదయం 7గంటలకు శ్రీ విఘ్నేశ్వర పూజ, దంపతులచే సంకల్పం, పంచగవ్యప్రాసన, పూర్ణాహుతి 10 గంటలకు పరమహంస పరివ్రాజకాచార్యులు తమిళనాడు కుర్తాళం శంకరాచార్యులు శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి వారిచే శ్రీ అమ్మవారికి అభిషేకం ఏకోత్తర సహస్ర(1001)కలశ స్నపనం మహాకుంభాభిషేకం మధ్యాహ్నం 1 గంటలకు అమ్మవారికి అలంకరణ,నీరాజనం మంత్ర పుష్పములు అనంతరం ప్రసాద వితరణ సాయంత్రం 6గంటలకు ఉత్సవ అనంతరం శాంతి కళ్యాణము,శ్రీ నగరేశ్వరస్వామి, జనార్ధన స్వామి వార్ల వార్షిక తిరు కళ్యాణ మహోత్సవము అనంతరం పుష్పయాగం, నీరాజన మంత్ర పుష్పములు ,తీర్థ ప్రసాద విరతణ జరుగుతుందని తెలిపారు.అలాగే నేడు నెల 31న శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవము ఉదయం 5:30 కి నగర సంకీర్తతో ప్రారంభమవుతుందని తెలిపారు.కార్యక్రమాలకు భక్తులు భక్తి శ్రద్దలతో హాజరై అమ్మవారి కృపకు పాత్రులుకాగలరని వారు కోరారు.సమావేశంలో దేవస్థాన సంఘం కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు,కోశాధికారి శ్రీధరాల సోమరాజు,ఉత్సవ కమిటి చైర్మన్ వుప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు నైతిక, మానవ విలువలు పరీక్ష

విశాలాంధ్ర-సబ్బవరం: ఇంటర్ ప్రధమ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 1న శనివారం నైతిక మరియు మానవ విలువలు పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ పి. వి. ఎస్. మూర్తి తెలిపారు. కమీషనర్ బోర్డు అఫ్ ఇంటర్మీడియట్, తాడేపల్లి వారి ఆదేశాల మేరకు నైతిక మరియు మానవ విలువలు పబ్లిక్ పరీక్ష ఫిబ్రవరి 1 న శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 3 వ తేదిన సోమవారం పర్యావరణ విద్య పరీక్ష జరుగుతుందని, ఈ పరీక్ష కు ఇంటర్ ప్రధమ సం.. విద్యార్థులు తప్పక హాజరు కావాలని, లేని పక్షములో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ను పరిగణలోకి తీసుకోవడం జరగదన్నారు. గతంలో ఈ పరీక్ష కు హాజరు కాని విద్యార్థులు కూడా తప్పక హాజరు అయ్యి, ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత సాధించాలని కోరారు.

బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో సందివాన్ గౌరవ దివాస్ అభియాన్

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు మళ్ల కాళేశ్వరావు ఆధ్వర్యంలో సందివాన్ గౌరవ దివాస్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండ మాస్టర్,జేవియస్ వర్మ,మొల్లేటి వాసు,మొల్లేటి వెంకట జగదీశ్వరావు,పల్లె జోతిష్,సూరిశెట్టి రామకృష్ణ,సూరిశెట్టి శ్రీనివాసరావు, కాంద్రేగుల గణేష్, కరోతి విజయ్ కుమార్,మద్దాల సీతారావు,లంబ శ్రీను,గుద్దె గణేష్,మద్దాల రాము,సూరిశెట్టి ప్రకాష్,అలాగే బీజేపీ పార్టీ సిధాంతం నచ్చి ద్వారపు డిరెడ్డి పరమేశ్వరావు ఆధ్వర్యంలో వార్డ్ నెంబర్ కాంద్రేగుల రామప్పారావు,శరగడం గణేష్, మలేశ్వరపు సురేష్,శివార్చన సతీష్ భారతీయ జనతా పార్టీలో చేరారు.

పెద్దపూడి అగ్రహారంలో ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పెదపూడి అగ్రహారం గ్రామం నందు ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. శిబిరంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు, పాడి పశువులకు మరియు లేగ దూడలకు ఏలిక పాముల మందులు , కోళ్లకు వ్యాధి నిరోధక టీకాలు కలిపి 373 జీవులకు ఉచితంగా అందజేసిన ఈ శిబిరంలో పశువైద్యాధికారి డాక్టర్ రాము బగాది మరియు సిబ్బంది , శ్రావణి పంచాయతీ సెక్రెటరీ,అప్పలరాజు, సునీల్, నానాజీ, సన్యాసి నాయుడు, నాగమయ్య, శ్రీను మరియు రైతులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

మహిళల్లో అక్షరాస్యత పెంచేందుకు 'ఉల్లాస్'

ఎంపీడీవో పద్మజ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని నిరక్షరాస్యత తో ఉన్న వయోజనులకు అక్షరాస్యులుగా తీర్చిదిద్దటమే ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని స్థానిక ఎంపీడీవో పి పద్మజ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం వాలంటరీ టీచర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో మహిళా సమైక్య సంఘాల నుండి 49 మంది వాలంటరీ టీచర్లను ఎంపిక చేశామన్నారు. వయోజనులకు విద్యాభ్యాసాలు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి వాలెంటరీ టీచర్ల కు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా 49 సెంటర్లకు ఒక్కొక్కరికి మెటీరియల్ కు 400 రూపాయలు చొప్పున పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే పెన్నులు,పుస్తకాలు తదితర సామగ్రి అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సి హెచ్ శ్రీనివాసరావు, ఈఓఆర్డి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో జాతిపితకు ఘన నివాళి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురంలో గురువారం మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు గాంధీ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు .

వాడ్రాపల్లి సర్పంచ్ నూకరాజుని పరామర్శించిన అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు కరణం ధర్మశ్రీ

విశాలాంధ్ర-మునగపాక: అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకులు,చోడవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ కలిసి మునగపాక మండలం వాడ్రాపల్లి గ్రామ సర్పంచ్ నూకరాజుని పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో దాసరి అప్పారావు,చేపల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

దుప్పితూరులో ఉచిత పశు ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-అచ్యుతాపురం : దుప్పితూరులో ఉచిత పశుఆరోగ్య శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పశువైద్యాధికారి కె శివకుమార్, పశువులకు గర్భకోశ వ్యాధులకు, ఎదకురాని పశువులకు చూడి పరీక్షలు, 70 పశువులకు, మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణి చేశారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, గోపాలమిత్రలు రామారావు, రవిచంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు.